
అనురాగ
వల్లరి
కొల్లకుదురు-
రాజశేఖరరెడ్డి

బ్రాడ్ బజార్ గల్లీలోంచి హడా వుడిగా రాము పరుగెత్తు కొంటూ వచ్చాడు. అప్పుడే బయలుదేర బోతోతున్న డబుల్ డెక్కర్ బస్‌లో ఎక్కబోయాడు. ఫుట్ బోర్డు ప్రయాణీకులతో కిక్కిరిసి వుంది. ఎక్కేందుకు తావే కను పించలేదు. "సలామ్ బాబూజీ! నన్నెక్కనివ్వండి" అని అడి గాడు.

ఇంతలో ఆ బస్ దగ్గరికి సడన్ బ్రెక్‌తో కారాగింది. గబగబా ఓ యువతి కారు దిగి బస్ కేసి నడిచింది. జనం కళ్ళన్నీ ఆమె వైపు తిరిగాయి. ఆమె రాగానే ఫుట్‌బోర్డుపై వ్రేలాడు తున్న కొందరు కిందకు దిగారు. "ఎక్కమ్మా" అన్నా రెవరో!

రాము ఆమెను చూసి ఉత్సాహితు డైయ్యాడు. ఏదో ఆశ్చర్యం కళ్ళలో పొరగమ్మింది. ఆమెను వెంబడిస్తూ జొర బడాలని ప్రయత్నించారు. అప్పటికే దిగిన వారు ఎక్కేశారు. ఆమెకు ఏర్పరిచిన దారి మూసుకు పోయింది. బస్సు బయలు దేరింది.

'పీచే బస్‌మె ఆవ్ రే'' అన్నాడొక ప్రయాణీకుడు.

ఆ మాటలు వినిపించుకోలేదు. కదులు తున్న బస్‌తో పాటూ పరుగెత్తాడు. అంత లేదు. అయినా పట్టుదలతో వెంటపడ్డాడు. చివరకు రాడ్ చిక్కించు కొని ఒక కాలు లోపల పెట్టి వ్రేలాడాడు. లోపలనుండి ఎవరో పైకి రమ్మని లాగారు.

పై అంతస్థులో సీట్లన్నీ నిండి వున్నాయి. రాము ఉసూరు మన్నాడు. అతడి కళ్ళు ఎవరి కోసమో వెతికాయి. ఆమె కూర్చొని వుండడం చూచి తృప్తి పడ్డాడు. ఏవో ఆలోచనలు పలుకరించాయి.

బయట సన్నని వాన తుంపర పడు తోంది. నేల ఈవి నట్టు జనం తిరుగాడు తున్నారు. బడికి పొయ్యే పిల్లలతో రోడ్లు కళకళ లాడు తున్నాయి. రాము కళ్ళు విప్పార్చి ఉత్సాహంతో వారిని చూస్తూ నిలబొడ్డాడు.

బస్ అఫ్‌జల్‌గంజ్‌లో నిలచింది. ఇద్దరు లేచి నిలబడ్డారు. అటుకేసి రాము రివ్వున దూసు కొంటూ పోయాడు. ఆ సీట్లో జారపడ్డాడు. తను కోరిన వారి చెంత సీటు దొరికి నందుకు సంబర పడుతూ ఆమె కేసి చూశాడు

ఆమె కిటికీ లోంచి చూస్తోంది. వర్షంలో పరుగులు తీసే పిల్లల్ని చూస్తూ ముచ్చట పడుతుంది. కళ్ళతో నవ్వు తోంది. ఆమె మనస్సులోని సువాసన లేవో అంటినట్టు రాము బలంగా గాలి పీల్చాడు. బస్‌కోటి దగ్గర ఆగింది. కొం దరు దిగిపోయారు. కొత్తవారు పై

కొచ్చారు. రాము కుడివైపు కూర్చున్న యువతిని చూసి "హలో లీలా హౌ ఆర్ యూ" అన్నాడో ప్రయాణీకుడు విష్ చేస్తూ. లీల తలతిప్పి 'ఫైయిన్' అని నవ్వింది. రాముకు ఆ నవ్వు ఎంతో బలం ఇచ్చినట్టు అనిపించింది. అతని అంతరాత్మకు అనిర్వచనీయమైన ఆనందం కలిగించింది.

ఒక లావు పాటి స్త్రీ తన శరీరాన్ని మోయలేక మోస్తు వచ్చింది. రొప్పుతూ రాము పక్క కూలబడింది. ఆ బరువు రాముపై బడి సన్నగా మూలిగాడు.

"యాడకే ఎల్లమ్మా"! అంది ముందు సీట్లో కూర్చొన్న ముసలావిడ లావు పాటి స్త్రీని పలుకరిస్తూ.

"పోచమ్మ గుడికి" అంధి ముక్త సరిగా.

ఎల్లమ్మ ఎందుకో కోపంగా ఉంది. రుసరులాడుతోంది. మళ్ళీ పలకరిస్తే మీదబడి కరిచేట్టు కొరకొరా చూస్తోంది. ఆమెకు పెళ్ళయి పదేళ్ళు. పిల్లలు లేరు. భర్త రెండో వివాహం తల పెట్టాడు. ప్రతి రాయికీ రప్పకీ మొక్కుకుంది. రకరకాల నాటు మందుల్ని వాడింది. ఎల్లమ్మకు పసిపిల్లల్ని చూస్తే చిరాకు. తనకు పుట్టలేదని కోపం. ఎక్కడ చూచినా పిగిలిన ఉసిళ్ళ పుట్టల్లా కనపించి, తనకు పిల్లలు లేరని పదేపదే జ్ఞప్తికి తెస్తుంటారని క్రోధం.

ఎల్లమ్మ తన మధ్యలో కూర్చున్న రాము కేసి కోపంగా చూపింది. అటు వైపు జరగమన్నట్టు కళ్ళతో సైగచేపింది. ఆ చూపులు రాముని భయపెట్టాయి. ఒకసారి తన కేసి చూసుకొని కుడివైపు ఒదిగాడు. బయటకు తొంగిచూచాడు.

వర్షం పెద్దదైంది. చల్లని గాలి ఈడ్చికొట్టు తోంది. రోడ్డుమీద ఒకావె బిడ్డపై చెంగు కప్పి తను తడుస్తూ పరుగులు తీస్తోంది. పాపల్ని ఒడిలో కూర్చోపెట్టి ఆయా రిక్షాకి పరదా కట్టిస్తోంది. బిచ్చగత్తె చంటిబిడ్డను అక్కున చేర్చుకొని జరిగిన పైట కప్పి చేయిచాపి యాచిస్తోంది.

వర్షపు జల్లు బస్‌లో ఎగిరి పడుతోంది. "ఆ కిటికీ అద్దం మూయండి అంది ఎల్లమ్మ లీలను ఉద్దేశించి ఉల్లాసంతో బయటకు తొంగి చూస్తున్న రాము గతుక్కుమన్నాడు. మూసిన అద్దంలోంచి బయటకు నిక్కినిక్కి చూశాడు. అంతా అస్పష్టంగా కనుపిస్తోంది.

రాముకు లీలను చూస్తుంటే చెప్ప లేనంత హాయి అనిపించింది. కట్టూ.... బొట్టూ.... ఆ తీరు చూసి తన ఆత్మీయులెవరో గుర్తు కొచ్చి కమల ముందు నిలిచారు. రాము మనోఫలకంపై లీల రూపం కొట్టవచ్చినట్టు ప్రతిబింబించింది. రాము ఆలోచనా అలల నుండి ఏదో రూపం పైకి వచ్చింది.

ఊహ లేవో రాములో బొంగరంలా గుక్కపెట్టి గిర్రున తిరిగాయి. మనస్సుకు రెక్కలు మొలిచాయి. ఎక్కడెక్కడికో పరుగులు తీయించాయి. తారా జువ్వలా తారాపథం అందుకొన్నాయి.

రాము తన కుబుసం విడిచాడు. ఊహారాజ్యంలో పాదం మోపాడు. అక్కడ రాముకి.... కావలసినంత స్వేచ్ఛ! కోరినంత హాయి! ఏ చీకూ చింతా వుండదు! తిట్లూ .... దండింపులూ లేవు. యిష్టం వచ్చినట్టు తిరుగుతాడు. కోరిక దాన్ని అందుకొంటాడు. తన ఊహల రెక్కలు ఒక్కొక్కటీ విప్పదవడం మొదలుపెట్టాడు.

అక్కడ....రాము కో చిన్న గుడిసె వుంది. కుక్కి మంచంపై వెచ్చగా పడు

---


తెలుగు భాషా పత్రిక

(తెలుగు భాషా సేవకై కంకణం కట్టుకున్న అమెరికా ఆంధ్రుల పత్రిక)
నిర్వహిస్తున్న

# సైన్సు ఫిక్షను కథల పోటీ

ఆధునిక విజ్ఞాన ప్రచారానికి సైన్సు ఫిక్షను (సైన్సు సూత్రాలను ఆధారం చేసుకుని వస్తున్న కథలు, నవలలు) ఎంతైనా ఉపకరిస్తుందని, అట్టి సాహిత్యం తెలుగులో అంతంతమాత్రంగా ఉందని "తెలుగు భాషా పత్రిక" సంపాదక వర్గం గ్రహించి సైన్సు ఫిక్షను కథల పోటీ నిర్వహిస్తున్నది.

**నిబంధనలు :**

1. స్వీయ రచనలే కాని అనువాదాలు పంపరాదు.
2. వ్రాతలో పదిహేను పేజీలను మించరాదు.
3. బహుమతి పొందిన కథలు 'తెలుగు భాషా పత్రిక' సంచికలో ప్రచురించబడతాయి.
4. రచనలు పంపుటకు ఆఖరు తేది జనవరి 31, 1972.

**మొదటి బహుమతి :** 300 రూపాయలు (మూడు వందల రూపాయలు)
**రెండవ బహుమతి :** 150 రూపాయలు

తెలుగు భాషా పత్రిక వివరాలకోసం దిగువ చిరునామాకు వ్రాయండి. రచనలను రిజిష్టర్డు బుక్ పోస్టులో పంపండి.

శ్రీ రెడ్ల శేషగిరిరావు, M. A., B. A. I. I. B.
'తెలుగు భాషా పత్రిక' గౌరవ ప్రతినిధి,
బ్యాంకు ఆఫ్ ఇండియా,
విశాఖపట్నం-1, ఆంధ్రప్రదేశ్.


---

కొని ముసుగు తన్నిపెట్టాడు. మంచం క్రింద కుక్క నిదురపోతోంది. బారెడు పొద్దెక్కింది. మంచి గంధం సువాసనలా తల్లివచ్చి నిలబడింది 'నా బంగారు కొండా నిదురలేరా'- నాచిట్టితండ్రి మేలుకోరా!' అని మేలుకొలుపులు పాడింది. బద్ధకంగా ఒత్తిగిల్లాడు. మారాం చేశాడు, తల్లి బ్రతిమలాడింది. ఏవేవో తియ్యని ఆశలు పెట్టింది. చివరకు ముసుగు లాగేసింది.

అరమోడ్పు కన్నులతో తల్లిని చూసి చిరునవ్వులు ఒలకబోశాడు. తల్లి మొహంలో అనురాగం....వాత్సల్యం చిందాడుతోంది. ఆప్యాయంగా రాముని ముద్దుపెట్టుకొంది. చిట్టి చేతులతో తల్లిని చుట్టివేసి గారాలు గుపిశాడు.

తల్లి స్నానం చేయించింది. దొర బాబులా సింగారించింది. గోరుముద్దలు కలిపి అన్నం తినిపించింది. ఆకులో జొన్నరొట్టెలు పెట్టి కట్టింది. గూట్లో పుస్తకాల్ని తెచ్చిఇచ్చింది. బయట 'బెల్' వినిపించింది. రాము పరిగెత్తుకొంటూ వచ్చి 'నేను రెడీ' నాన్నా?'' అన్నాడు. ఇంతలో తల్లివచ్చి మురిపెంగా తండ్రి వద్దకు తీసుకెళ్ళి సైకిల్‌పై కూర్చొబెట్టింది. ఒక్కసారిగా ముగ్గురు పకపకా నవ్వారు. ఆ నవ్వులు గుడిసెంతా ప్రతిధ్వనించాయి. సంతోషంతో కుక్కతోక ఆడించింది. తల్లిచెయ్యి వూపుతూ టాటా చెపుతోంది. రాముకన్నుల్లో తల్లిరూపం కదిలాడుతోంది!

రాములో కన్నీళ్ళు తిరిగాయి. సాయంకాలందాకా తల్లివియోగంతప్పదు. సైకిల్ సాగిపోయింది. తండ్రి స్కూల్లో దిగవిడిచాడు. స్కూలు మెట్లెక్కుతూ పుస్తకాల్లోనుండి తల్లిఫొటో తీశాడు. చూసుకొని తృప్తిగా నవ్వాడు. ఫోటోని ముద్దు పెట్టుకున్నాడు.

"అలా మోచేతితో పొడుస్తావేం! అటు జరిగి కూర్చో" అంది ఎల్లమ్మ కసిరి రాముని నెట్టేస్తూ.

రాము ఊహలఉండ జారిపడింది. కమ్మనికలలు చెదిరిపోయాయి వాస్తవ ప్రపంచంలోకి వచ్చాడు. బిడియపడుతూ లీలవైపు వొత్తిగిల్లాడు. అప్పుడే లీల రాముకేసి చూసింది. ఇద్దరి కనులూ క్షణంసేపు కలుసుకొన్నాయి. ఆ చూపులో ఆప్యాయత వుంది. అనురాగం వుంది. వాత్సల్యం వుంది. ఆ చూపులోని ఏదో వెలుగు రాముని ఒళ్ళంతా తడిమింది. పులకరించాడు, లీలఆత్మను రాము ఆమె కన్నుల్లో చూసినట్టయింది. ధనికుడు ధనం కోరుతాడు. దరిద్రుడు హృదయం కాంక్షిస్తాడు.

రాములో ఎంతో ధైర్యం వచ్చింది. ఉత్సాహంతో ఉరకలు వేశాడు. తన ఆత్మీయులైన వారెవరో తనచెంత వున్నట్టు తబ్బిబ్బు అయ్యాడు. లక్కపై

....పీలు హత్తుకున్నట్లుగా రాము వొదిగి వొదిగి లీలను హత్తుకొన్నాడు. మళ్ళా తియ్యని ఆలోచనల్లో మునిగాడు.

లీల రాముని గమనిస్తూనే వుంది. తను చూసిన చూపుతో ఒక్కసారిగా వచ్చిన మార్పు కనిపెట్టింది. రాములో మారుతున్న భావాల్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ కనుగొనల్లోంచి చూపు సారించింది. అతడి మహదానందం చాటున దాగిన రహస్యమేమైఉంటుంది? ఈ పసివాడు తననుండి ఆశిస్తున్నదేమిటి? ప్రపంచాన్ని జయించిన తృప్తి ఆ మొహంలో ఎందుకు కనిపిస్తున్నది?

లీల కుడిచెయ్యి చూపుడు వేలితో గెడ్డంపై రాసుకొంటూ ఆలోచించ సాగింది. ఆమెకు అంతుచిక్కలేదు. లీల బయటకు చూసింది. వర్షం తగ్గింది. కిటికీ గ్లాసు పైకెత్తింది. రోడ్డుపై పిల్లలు గుంపులు గుంపులుగా కదిలిపోతున్నారు. ఈ ప్రపంచమంతా పిల్లలమయం అనిపిస్తున్నాయి. హరివిల్లువిరిసినట్లు రంగు రంగుల దుస్తుల్లో మెరుస్తున్నారు.

ఈ పసిపాపల్ని కనిపెంచే తల్లిదండ్రులు ఎంత అదృష్టవంతులు? ఎంతో పెట్టి పుట్టివుండాలి! పసిపాప నట్టింట పారాడే అదృష్టం తనకు లేదు. సమస్త భోగాలున్నాయి. ఏరి కోరి వలచినభర్త నీడలోనే జీవితం సాగుతోంది. తన జీవితం నందనవనంలోకి విసిరివేయబడి(న దని అందరూ మురుస్తారు. అతృప్త.... కనిపించని ముళ్ళమంటలున్నాయని వారికేం తెలుసు?

తనకు మనస్తత్వ శాస్త్రంలో డిగ్రీలుంటేనేం? తన అంతరాంతరాల్లో పేరుకున్న అతృప్తి తొలగించుకో కలిగిందా? జీవితంతో రాజీపడి నెట్టుకొస్తోంది! లీలలో ఏవేవో కోరికలు మొసులెత్తాయి. తను తల్లి అయి....లాలిస్తున్నట్టు....ముద్దుమురిపాలు తీర్చుకొంటున్నట్టు .... ఊహలు కలిగాయి.

బస్ సడన్ బ్రేకుతో కీచుకొంటూ ఆగింది. అబిడ్ సర్కిల్ దాటి తాజమహల్ దగ్గర నిలబడింది. రాము నిక్కినిక్కి చూచాడు. అక్కడ ఎన్నో స్కూళ్ళకు కూడలి. వారికోసం ట్రాఫిక్ అంతా పెద్ద జామ్ అయింది. కాన్‌స్టేబిల్ మరీ చిన్న చిన్న పిల్లల్ని రోడ్డు దాటిస్తున్నాడు.

సైజులవారిగా సాగిపోతున్న పిల్లల్ని చూస్తూ రాము ఉల్లాసంతో ఊగాడు. పైకి లేచి నిలబడి కిటికీలోంచి బయటకు చూచాడు.

"తప్పుకో పాపా! అ...రె....రె రిక్షా వచ్చేస్తోంది! ఓయ్ రిక్షా వాలా.... అలా స్పీడుగా పోనిస్తావేం! నెమ్మది .. నెమ్మది అ....మ్మ ...య్య! పాపవాడేసింది" అని కేకలు పెట్టాడు.

"ఓ....య్ పాపా! అలా దిక్కులు చూస్తూ నడుస్తావేం! నీ వెనుక సైక్రి

లొస్తుంటే! తప్పుకో .... తప్పుకో..... అయ్య బాబోయ్ ఎంత చెప్పినా వినిపించు కోదేం! ఏయ్ సైకిల్‌వాలా! ఏంటా విసురు! పాపాయి కనుపించడం లేదూ. కళ్ళు నెత్తి కెక్కాయా'' అని అరుస్తూ చప్పట్లు చరిచాడు.

''ఓ....బాబూ చెల్లిని వదిలేసి అలా పరుగిడతావేం! నీతో తీసుకపో! అ.... రె....రె పాప ఏడుస్తున్నదే? కానిస్టేబుల్ గారూ! ఆ పాపను రోడ్డు దాటించండి'' అని రాము చెప్పుకుంటూ పోయాడు.

ఎదురుగా గ్రామర్ స్కూలు ఆవరణలో క్రికెట్ ఆట సాగుతుంది. వారిని చూస్తూ....తను అలా ఎప్పుడు ఆడగలడు? ఆట చూస్తూ....నేనైతేనా?....ఆ బంతిని ఫోర్ కొట్టేవాణ్ణి అ....రె....రె కాచ్.... కాచ్ .... పట్టుకో .... పట్టుకో ఛీ....ఛీ వదిలేశాడు!''

బస్సుకదిలింది.రామువచ్చి కూర్చొన్నాడే కానీ మనస్సంతా పిల్లల పైనే వుంది. తల్లిదండ్రులు చిన్న పిల్లల్ని వదిలి ఎలా వుంటారో? వారి కేమైనా ఐతే ఏమౌతారో? స్కూళ్ళన్నీ పిల్లల ఇళ్ళ దగ్గరే పెడితే ఎంతో మేలు—అనుకున్నాడు. రాము.


బస్సు మెల్లగా సాగుతోంది. చర్చిలో చెట్టుపై కోతులు గెంతుతున్నాయి.పెద్దకోతి తన పొట్ట కింద పిల్లలు కరుచుకొని వుంది. రాము ఆ కోతిని పదేపదే ఆశ్చర్యపోతూ చూచాడు. జాన్స్ బేకరీ గోడపై ఓ పిల్లి తన రెండవ కూనను నోటకరుచుకొని పరుగులు తీస్తోంది. అ....రె....రె ఆ కూన ఎక్కడైనా జారిపోతే? అనుకొన్నాడు రాము. పిల్లాడ్ని వీపుకు కట్టుకొని తోపుడు బండిపై భర్తను పెట్టుకొని నెట్టు కొంటూ బిచ్చగత్తె అడుక్కుంటోంది చిన్న ..చిన్న పిట్టలు ఆ కా శ ం లో ఎగురుతూపోతున్నాయి. కుక్క తన పిల్లలకు పాలిస్తోంది.

ఇవి చూస్తున్న రాములో వింత వింత ఊహలేవో ఉబికి వచ్చాయి. కళ్ళు మూసుకున్నాడు—వాడు కోతిగా పిల్లిగా పుట్టాడు. కాసేపు కుక్కపిల్లగా మారాడు. మరి కాసేపు పిల్లికూనగా అవతరించాడు. పక్షిరూపంలో ఆకాశంలో ఎగిరిపోయాడు. చుక్కల్ని తాకుతూ పక్కకు వొరిగాడు.

రాముని చూపిస్తూ ''మీ బురద కాళ్ళతో ఎలా తొక్కుతున్నారో చూడమ్మా'' అంది ఎల్లమ్మ లీలను ఉద్దేశించి.

ఆకాశంలో పక్షి రూపంలో విహరిస్తున్న రాము పూర్తిగా ఎల్లమ్మవైపు తిరిగిపోయివున్నాడు.బురదబూట్లతో ఆమె చీరను తొక్కుతున్నాడు.

ఆలోచనాదాహంలో దప్పిక తీర్చుకొంటున్న లీల ఎల్లమ్మ మాటలకు తేరుకొంది. కానీ తనను ఉద్దేశించి కావట్లు చూసి ఊరుకుంది.




''మీ కేనమ్మోయ్! చెప్పేది! పోరణ్ణి అలా జరుపుకోండి'' అంది రామును గట్టిగా నెట్టివేస్తూ.

ఆకాశంలో చెక్కర్లుకొడుతున్న రాము ఆ కేకలకు తెప్పరిల్లాడు. కన్నులు తెరిచాడు.

"బెల్లం కొట్టిన రాయిలా చూస్తావేమ్మా! మీ పిల్లోడికాళ్ళు తీయమనండి'' అంది ఎల్లమ్మ కోపంగా చూస్తూ.

ఏవో ఆలోచనల్లో మునిగిన లీలకిదేమీ అర్థం కాలేదు. ఒక్కసారిగా విత్తరపోయి తికమక పడింది. ఏం చెప్పాలో తోచలేదు. ''మా అబ్బాయి కాదమ్మా''అంది చటుక్కున. అనకూడని మాట గబుక్కున జారి అన్నప్పుడు కలిగే సున్నితమైన సంకోచావస్థతో లీలమనస్సు తహతహ లాడింది.

మీ పోరడుకాదా! అరేయ్! ఆ దొర్ల సీట్లో ఎందుకొచ్చినవ్? లేచిపో!''అంటూ ఎల్లమ్మ రాముచొక్కా పట్టుకొని లేవదీసి నెట్టబోయింది!

లీల అన్నమాట రాములో వెన్నులో శూలంపెట్టి గుచ్చి ఎత్తినట్లయింది. కష్టపడి కట్టుకొన్న అనకట్ట ఒక్కసారిగా కట్లుతెగి కొట్టుకపోయింది. ఆశాప్రపంచం తల్లక్రిందులైంది. పరకాయ ప్రవేశాలు ముగించుకొని వాస్తవంలోకి వచ్చాడు. నిరాశ....విస్పృహ....భయం ఒక్కుమ్మడిగా నొక్కాయి.

హఠాత్తుగా కాలు జారి నీళ్ళలో పడబో

తున్నప్పుడు ఎలాంటి భయమేస్తుందో— ఆధారం కోసం శరీరం ఎలా తపిస్తుందో అలాంటి భయం లోపలనుంచి పొగ వలెకమ్మి వేసింది.

రాములో కలుగుతున్న మార్పును చూస్తూ లీల బిత్తర పోయింది. ఏదో ఊహించు కోవడానికి ప్రయత్నించింది. "పోనీలేమ్మా! ఎవరైతేనేం పసివాడు! ఇలా కిటికీ వద్ద వచ్చి కూర్చొం టాడులే" అంటూ లీల రాముని చెయి పట్టుకొని కూర్చొ పెట్టింది. కానీ ఆమె మనస్సంతా రాముపైనే కేంద్రీకృత మైయింది.

రాము మనస్సంతా బోసిగా దోబూచి గావుంది. కళ్ళుమూను కొన్నాడు. వెచ్చని కన్నీరు ఉబికివచ్చింది. ధారాపాతంగా కురిసింది. రాముకళ్ళు తెరిచాడు. చూపుకు నీళ్ళు అడ్డం వచ్చాయి. ఏమీ కనపడ లేదు. మళ్ళీ కళ్ళు మూసుకొన్నాడు.

రాము చీకటి గుయ్యారంలోకి అడుగు పెట్టాడు. అక్కడ ఒంటరి వాడైయ్యాడు. అసహాయంగా శూన్యంలోకి చూశాడు. ఇప్పుడక్కడ రాముడి ఇల్లు లేదు. తల్లి లేదు. తండ్రి లేదు. స్కూలు లేదు. కుక్కలేదు. అన్నీమాయమై పోయాయి. గుడ్డివాడు దారి కోసం తడుము కొన్న ట్టుగా రాము అక్కడ తప్పటడుగులు వేశాడు.

అక్కడ... రాముని ఎవరో వెక్కి రించారు. ఎద్దేవా చేశారు. అగాధంలోకి పడదోశారు. రాము మొహంలో ప్రతి నిమిషము ఏవేవో భావాలతో పరుగులు తీశాయి.

బస్సు కవాడిగూడ వద్ద నిలచింది. ప్రయాణీకులు చాలామంది దిగి పోయారు క్షణక్షణమూ రాములో మారి పోతున్న ముఖ కవళికల్ని చదవ ప్రయత్నిస్తోంది. పసివాడి మనస్తత్వం పసిగట్ట ప్రాకులాడు తోంది.

రాము చొక్కా తడిసి పోయింది. వెక్కిళ్ళ కన్నీళ్ళు ఆపు కోవాలని చూశాడు. వాడి దైన్యం బాధ లీల గుండెల్ని పిండింది. ఆమె మనస్సు అస్త వ్యస్తమైంది. తను చేసిన తప్పు సరిగ్గా అర్థంకాక వాపోయింది.

రాము తలపై ఆప్యాయంగా చేయి వేసింది దగ్గరకు తీసుకొని "ఎందుకు బాబూ! ఏడుస్తున్నావ్! అంది లీల సుతి మెత్తనగా.

రాము జవాబేమీ చెప్పలేదు. మూగ చూపులతో గుచ్చెత్తాడు. కన్నీరు వర్షంలా కురుస్తూనేఉంది.

"అ....రె....రె! అలా ఏడవచ్చునా! ఆవిడ....దిగిపోయింది లే" అంది బుజ్జ గిస్తూ.

లీల లాలనచేసే కొద్దీ—రాములో వెక్కెళ్ళు ఎక్కువయ్యాయి. బిగపటుకో

లోపలి గుక్కెడు మింగాడు. మింగినట్టు మింగి మళ్ళీ వెక్కి-వెక్కి ఏడ్చాడు.

లీలలో జాలి....దయ.... వాత్సల్యం ఒలికిపోయింది. తన చెంగుతో కన్నీళ్లు తుడిచింది. తలపై చేయివేసి నిమురుతూ కూర్చుంది. కొంతసేపు నిశ్శబ్దంగా ఓదార్చింది. పాపాత్ములు పాపాలను పాపపరిహారం చేసిన జీసస్ హస్తంలా కారుణ్యంతో....వాత్సల్యంతో....దువ్వింది.

రాములో కొంత స్వార్థం వచ్చింది. ఏడుపు దిగమింగాడు. ఆమెలోని ఏదో అనిర్వచనీయమైన శక్తి ఆకట్టుకొంది. కన్నీరు తుడుచుకొన్నాడు. కానీ.... ఎక్కడో ఏదో గాయం కెలకవేసింది. అది ....మానని గాయం .... సరిపెట్టుకోక తప్పదు.

లీల మొహంలో ఆలోచనా రేఖలు దట్టమయ్యాయి. పసివాడిలో రేగిన క్షోభకు మూలం వెతుకుతోంది. అంతు చిక్కక ఆరాటపడుతోంది.

"నీ పేరేంటి బాబూ" అంది లీల ఎంతో ప్రేమగా.

"రా....ము" అన్నాడు మెల్లగా ఆ మాట పాముబుసలా వినిపించింది.

"ఎక్కడికెడుతున్నావ్ స్కూలుకా?" అంది నిజంకానట్టు ఊహిస్తూ.

కాదన్నట్టు తలఊపాడు. కాసేపు లీల నిశ్శబ్దంగా వుంది. రాము తేరుకుంటున్నట్టు గ్రహించింది.

"నీ చేతిలో ఆ....పళ్ళెం.... ఏంటి?"

"అన్నం."

"ఎవరికోసం?"

"మా బాబాయికి. సికింద్రాబాద్‌లో పోస్టాఫీస్‌లో పని."

"అయితే ఇంతదూరం తీసుకెళ్ళాలా? ఇంటికి రారూ?" అంది విస్తుపోతూ.

"సరిగ్గా రాడు; ఎప్పుడో వస్తాడు. రానప్పుడు నేను అన్నం తీసుకపోతా."

"ఇంటికి ఎందుకు రాడు రామూ?" అంది.

రాము కాసేపు మౌనంవహించాడు.

"బాబాయి పేకాడతాడు. తాగుతాడు. సిన్నితో ఎప్పుడూ పోట్లాడతాడు. జీతం ఇంట్లో ఇవ్వడు దోస్తులతో కూడి ఖర్చు చేస్తాడు. అన్నం తీసుకరాపోతే నన్ను చావగొట్టాడు ఆ....భయంతో తీసుకపోతా" అన్నాడు రాము.

బాధ....దిగులూ .... భయమూ అన్నీ ఒకటై మొహంలో పేరుకొన్నాయి.

"నీ కంటె పెద్దవాళ్ళు ఎవరూ లేరా?" అంది లీల బాధగా.

"ఉన్నారమ్మా. కానీ ఎవరూ పోరు."

"అయ్యో! ఇంత పసివాడితో అంత దూరంనుంచి ఎలా పంపిస్తున్నారు? ఈ మహాపట్నంలో [illegible] తెలుసుకొని ఎలా పోగలుగుతున్నావ్ రామూ?" అంది లీల జాలిపడుతూ.

"నా కేం భయంలేదమ్మా! ఒక్కణ్నే వెళ్ళిరాగలను" అన్నాడు రాము తేలిగ్గా.

"ఇలా తిరుగుతుంటే స్కూలు కెప్పుడు పోతావ్!" అంది.

"నేను చదవటం లేదమ్మా" అన్నాడు దిగులుగా.

"అదేం రామూ! చదువుకోకపోతే ఎలా? మీ అమ్మా నాన్నా ఎలా వూరు కొంటున్నారు" అంది.

రాము మౌనం వహించాడు. ఆ మౌనం వెనుక ఏదో దాగివున్నట్టు లీలకు అనిపించింది. కొంతసేపు గడిచింది. రాము ఏదో చెప్పబోయి తమాయించుకున్నాడు. దిగమింగాడు. స్తబ్దుగా వుండిపోయాడు, చివరకు తెమిలాడు.

"నా .... కి .... అమ్మా .... నాన్నా లేరమ్మా" అన్నాడు పట్టుకొన్న కొమ్మ విరిగి జారిపడినట్టుగా నిట్టూరుస్తూ.

లీల గుండెలపై ఏదో బరువుపెట్టి నొక్కినట్టయింది. రాము విడచిన నిట్టూర్పులోని వేడి లీల హృదయంలోకి సోకి కాలినట్లయింది.

"స్కూలు కెళ్ళకుంటా ఇంట్లో రోజూ ఏం చేస్తూంటావు" అంది లీల.

రాము గట్టిగా వూపిరి పీల్చుకొని భారంగా నిట్టూర్చాడు. ఇప్పుడు పూర్తిగా మామూలు మనిషి అయ్యాడు. వొంచిన తల పైకెత్తాడు.

"రోజూ అంట్లు తోముతాను. కసువు ఊడుస్తాను. పంపునుంచి నీళ్లు తెస్తా. బజారుకెళ్ళి సామానులు తెస్తా. పిల్లల్ని ఆడిస్తా" అన్నాడు మామూలుగా.

లీల పై సమాజంలో వ్యక్తి. ఆమెకు ఊహకు అందనివర్గంలో వాడు రాము. బుక్కెడు మెతుకులకోసం ఇంత బండ చాకిరి ఎలా చేయిస్తున్నారో అని ఆశ్చర్య పోయింది.

"ఇ....న్ని పనులు నీ వొక్కడివే ఎలా చేస్తున్నావు" అంది విచారిస్తూ సానుభూతిగా.

"చెయ్యకపోతే మా పిన్ని వూరుకొంటుందా!" అన్నం పెట్టదు. తంతుంది. ఇ....న్ని చేస్తున్నా .... రోజూ .... ఏదో సాకుతో కొడుతూనే వుంటుంది.

"నీ ...అమ్మ పంపలేదని నా యువాన పారేసిందిరా' అని మా అమ్మను తిడుతుంది" అన్నాడు రాము జీరపోయిన గొంతుతో కన్నీరు అప్రయత్నంగా కారింది.

లీల మనస్సు ఏకిన దూదైంది. హృదయం గిలగిలమని కొట్టుకొంది. 'మా అమ్మను తిడుతుంది' అని చెప్పినపుడు రాము కనిపించినతీరు ఆమెను చలింపజేసింది. పసివాడిలో మరణించిన తనతల్లిపై ఎంత ప్రేమ దాగివుందో చూచి కరిగిపోయింది.

"ఈ మాత్రం చాకిరిచేస్తే ఎవరింట్లో అయినా బతకొచ్చుగా" అంది లీల ఆవేదనపడుతూ. ఆమె కనుగొనల్లో కన్నీరు తొంగిచూసింది. సమాజంలో ఇలాంటి వర్గం ఒకటి వుందని తన కెన్నడూ తట్టనందుకు సిగ్గుపడింది.

"ఔనమ్మా! కాని మా పిన్నికూతురు నాలుగేళ్ళది. అదంటే నాకు భలేయిష్టం! అరడజను మందిలో అదొక్కటి నాలా నోరూవాయీ లేనిపిల్ల. పైగా అందరూ దాన్ని ఆడిపోసుకొంటారు. తిడతారు. కొడతారు. దాన్ని.... నేను పెంచుతున్నా ననుకోండి. నేను వెళ్ళిపోతే అది దిక్కు లేకుండా చచ్చిపోతుంది నమ్మా—ఎలా వదలివెళ్ళను" అన్నాడు రాము!

లీల అతని అంతరంగం చూసి అదిరిపోయింది. ఊహించలేక పోయింది. తన క్రింది వర్గంలో ఇంతటి త్యాగమూర్తులు పుట్టి పెరుగు తున్నారని తనెప్పుడూ ఎక్కడా చదవలేదే? పేదరికంలోని బాధల్ని ఊహించగలదే కానీ వారి బాధల అడుగున దాగిన పరమార్థాన్ని తనెప్పుడూ పసికట్టలేదే? ఒక విధమైన సంతోషంతో లీల హృదయం కొట్టుకొంది. ఏదో ఒక కొత్త సత్యాన్ని కనిపెట్టినపుడు కలిగే స్పందన ఆమెలో కలిగింది. అనాధుడైన పసివాడు కష్టాల్ని ఓర్పుతో సహిస్తున్నాడు అక్కడ నుండి రాలేక పోయే అను బంధాన్ని పెంచుకుని సరిపెట్టు కొంటున్నాడు

చాతక పక్షి మేఘాన్ని కోరుతుందే కానీ నీరు తాగదు. అనుకొంది లీల.

లీల కురిపించిన వాత్సల్యం.... కారుణ్యం ..లాలన రాముణ్ణి దుఃఖం నుండి ...భయం నుండి వెదికి వెళ్ళికి పొరతోలి నట్టపింపించింది. ఇన్ని ప్రశ్నలు ఇంత ఓపిగ్గా ఇంతకు ముందు ఎవరూ అడిగి తెలుసుకోలేదు. సానుభూతి చూపలేదు. తనను ప్రేమించ గల అమృత హృదయులు నిజంగా వుంటారని ఊహించలేదు అలాంటి భావన కేవలం పిచ్చి ఊహలకే పరిమితం చేసుకొన్నాడు.

గాలి లేక ఊపిరాడక చెమటలు పోసి తడిసి ముద్దయినపుడు ఎక్కడి నుండో చల్లని గాలి ప్రసరించినపుడు కలిగే తృప్తి రాములో కలిగింది. లీల మానవత్వాన్ని పలికించే దేవతలా అనిపించింది.

లీలను వేధిస్తున్నది మరొక ఆలోచన. అది లీలలో అంతకంతకూ క్యూరియాసిటీ పెంచుతోంది.

"రామూ! ఇందాక అలా ఏడ్చా వెందుకూ" అంది లీల.

రాము వెంటనే జవాబు చెప్పలేదు. అలా చెప్పడానికి యిష్టపడటం లేదని లీల కనిపెట్టింది. "ఫరవాలేదు. చెప్పు రాము" అంది,

ఆమె గొంతులోని మార్దవం వివశుణ్ణి చేసింది. "అమ్మా నాన్న పోయి

నప్పటి మండీ ఆదరించేవాళ్ళేలేరమ్మా! నా పోవతి ఎవరూ కోరరు. నాతో ఎవరూ సరిగా మాట్లాడరు. నేను ఎవరికీ అవ సరం లేదు. ఎప్పుడూ ఒంటరిగానే వుం టాను. ఎక్కడికెళ్ళినా తోడూపీడా లేరు. నా కెవరూ లేరని అనుకుంటే ఒక్కసారి భయమేస్తుంది. దిగులు. నాకు కావాల్సిన వాళ్ళు నాతో ఉన్నారని ఊహిస్తుంటాను. వారితోకలిసి ప్రయాణం చేస్తున్నట్టు అను కొంటూ పోతాను.' అని రాము అపి తలవొంచు కొన్నాడు. కాసేపటి తరువాత అందుకే....మిమ్మల్ని అ....లా అనుకొని కూర్చొన్నా ఎందు కంటే చూసే వారికి మీతో కలిసి ప్రయాణం చేస్తున్నానని అను కొంటారు కదమ్మా "అన్నాడు రాము కాసేపు ఆగి గాలి పీల్చుకొని మీరు అ....మెతో అన్నమాట విన్నప్పుడు.... ఏడు పొచ్చిందమ్మా" అన్నాడు రాము జాలాగా ఆమె కేసి చూస్తూ ఆ చూపులు చాలా లోతుగా ఎక్కడ నుండో చూస్తూ న్నట్టుగా వన్నాయి. ఆ చూపుల్లో పైకి చెప్పుకో లేక ఎప్పటి నుందో దాచుకొన్న బాధ దాగివుంది.

లీల మనస్సు వెన్నముద్దలా కరగి పోయింది, పసివాడు తనెవరికో ఒకరికి చెంది వుండాలని తపిస్తున్నాడని విని మనస్సు తరుక్కుపోయింది. ఈ పరమ సత్యాన్ని నోటి గుండా రావడంతో ఆమె మనస్సు ఆర్ద్రమైంది.

బస్సు సికింద్రాబాద్ స్టేషన్ కొచ్చి నిలిచింది. ప్రయాణీకులందరూ దిగి పోయారు. లీల రాముణ్ణి నడిపించుకొంటూ మెల్లగా [illegible] ది. రాముకి చూసే కొద్దీ ఆమెలో ప్రేమ పొంగి పొరలు తోంది. పొదివి పట్టుకొని భుజంపై చేయి వేసి దగ్గరకు తీసుకొంది.

ఉన్నట్టుండి రాము 'అబ్బా' అని అన్నాడు. లీల ఉలిక్కిపడి పోయింది. రాము తలదించు కొన్నాడు. "ఏందుకలా అరి చావు. రామూ" అంది లీల రాము ఏమీ చెప్పలేదు. కాసేపు రాముణ్ణి చూస్తూ ఆలో చించి వెంటనే ఏదో తట్టి చొక్కా తొల గించి చూపింది. ఏవో వాతలు కనుపిం చాయి. "అబ్బే ఆదేం లేదులేమ్మా! మొన్న మా పిన్ని చంటోణ్ణి ఆడించ లేదని కోపం వచ్చి గరిటెతో కాల్చింది"

లీల హృదయం గిలగిలా కొట్టుకొంది. ఎంత తమాయించు కొన్నా కన్నీరు చింది పడింది. ఆమె పడుతున్న బాధ రాముకు ఆశ్చర్యమేసింది. వింత గా ఆమె కేసి చూశాడు.

ఈ దిక్కులేని వాడికోసం మీరెందుకు ఏడుస్తారమ్మా! ఇవన్నీ నాకు మామూలే "అన్నాడు రాము చొక్క సరిచేసు కుంటగా లీల గట్టిగా గాలి పీల్చుకొని" నువ్వు ఎప్పటికీ దిక్కులేని వాడివి కావు రామూ! దేవుడనే వాడుంటే నీలాంటి అనాథుల దగ్గరే వుండాలి నిన్ను కొడు కని చెప్పుకోవడానికి ఏ తల్లీ సిగ్గుపడదు. ఈ ప్రపంచం మీదే! మీదే! ఇదంతా మీ కోసమే! నీకేం భయం లేదు. ఇక నుంచి ....నే....ను....న్నా" అంది అక్కున చేర్చుకొని పసిపాపన్ని పసిడి మనసుతో ప్రేమించిన మనిషి పునీతుడౌతాడను కొంటూ.

([illegible] ప్రయా [illegible] మరో [illegible] అనాథ బాలుడు [illegible])